అన్వేషణ - వాస్తవిక

సన్నగా కురుస్తున్న వాన చినుకులు మాదుల్లా నేలను చిల్లులు పొడుస్తున్నాయి. మబ్బులు కమ్మిన సాయంత్రం గూళ్ళు చేరుకోబోతున్న పక్షుల్లా మనుషుల్ని కూడా తొందరే... బస్సు స్టాండ్‌లో మెహాలు వేళ్లాడేసుకుని మెడతో సారించి ముడుచుకు నిల్చున్న జనం... వర్షం నీళ్ళలో తడిసిన తారు రోడ్ల మీద వాహనాల స్కేటింగ్... పాకుతూ వెళ్లే కార్లూ, బస్సులూ... వీటి మధ్య కురుస్తున్న వర్షం నీటిలో కరిపిపోయిన చెమటలను తుడుచుకుంటూ, రోడ్డు బండిని తోసుకుంటూ పడిపడిగా వెళ్లే ఎతాయి వాలాలూ, మరి పకోడీవాళ్లూ.

బస్సు స్టాండ్ దగ్గర అటు గేటు నుంచి చూస్తున్నాడు తను. వాచీకేసి మాటి మాటికి విసుగెత్తిపోయింది. శర్మను తెచ్చుకున్నాడు మనసులో, వస్తానన్నాడు ఇంకా రాలేదు. ఏ అమ్మాయిలో గడుపుతున్నాడో అను కున్నాడు.

ఒక రోజు తను శర్మతో అన్న మాట గుర్తుకొచ్చి నవ్వుకున్నాడు.

"ఈ లైఫ్‌ని బాగా ఎంజాయ్ చేయాలంటే బదర్... జీవితంలో అభిలషణీయమైన సుఖాన్నంతటినీ నాశిగా చేసుకోవాలి." ఆవేశంతో అన్నాడు తను.

అప్పుడే లోపలికి వస్తున్న అమ్మాయిని రెప్ప వేయకుండా చూస్తున్న శర్మ సిగరెట్ పొగను పైకి వదులుతూ "ఐ... సీ..." అన్నాడు. అంతే!

కొత్త కొత్త అనుభూతులు పొందాలనీ, తనలో అంతకంతకూ పెరిగిపోతున్న అశాంతిని దూరం చేసుకోవాలనీ తను నగరానికి పారిపోయి వచ్చింది మాత్రం నిజం.

కానీ తను నాన్నతో చెప్పగలడా ఈ మాట?

అసలు నాన్న మనసులో ఉన్న ఆలోచన తనకు తెలుసు. శారదను తను పెళ్లి చేసుకోవాలి!

ఉదయం లేస్తూనే స్నానం చేసి వెంకటేశ సుప్రభాతం చదువుతూ కూర్చునే శారద; సాయంత్రమైతే గుడికి వెళ్లి భక్తితో రెంపలేసుకునే శారద; మధ్యాహ్నం తీరిక సమయాల్లో ఏ పొరుగింటి పిన్నిగారి దగ్గరికో వెళ్లి మంగళ హారతి పాటలు నేర్చుకునే శారద—

ఈ శారదను పూలు కోసుకునేటప్పుడో, పూజ చేస్తున్నప్పుడో ఏ కిటికీలోంచో దొంగ చాటుగా చూస్తూ ఇదీ ఒక కొత్త అనుభూతే అని సరి పెట్టుకోవాలా?

"వాళ్లకు బోలెడంత ఆస్తి వుంది. ఎంత లేదన్నా ఇరవై తులాల వరకూ బంగారం పెడతారు. ఏభై వేలు కట్నం మామూలే, అమ్మాయి మంచిది. ఆమెను చేసుకుంటే నువ్వు సుఖ పడతావు." అని హితబోధ చేశాడు నాన్న.

తను మాట్లాడకుండా లేచొచ్చి చీకటి గదిలో కూర్చున్నాడు.

అమ్మకు తనంటె జాలి. "ఎందుకు నాయనా చీకట్లో కూర్చున్నావ్? ఆయ నెప్పుడూ అంతే! తన మాటే తనది. ఇవతలి వాళ్ల మనసులో ఏముందో గ్రహించుకోరు. నువ్వేం బాధ పడకు." అని ఓదార్చింది.

పాపం... తను సుఖపడేం చేస్తుంది? భర్తంటే భయం... కొడుకు మీద ప్రేమ.

"విసుగ్గా ఉందమ్మా.. కాసేపు అలా తిరుగొస్తా!" అంటూ బయల్దేరాడు తను.

కాలుకి గజ్జె చేరుకోగానే ఆ చల్లటి గాలికి మనసు కాస్త హాయనిపించింది. చీకటి దూరమయింది.

కాస్త దూరంలో వెల్లు మరుగులో ఏదో ఆకారం మెదిల్తూంటే అటు చూశాడతను. కుతూహలం ఎక్కువైంది. దగ్గరికి వెళ్లాడు. మంగి అప్పుడే స్నానం చేసినట్లుంది. ఒళ్లు తుడుచుకుంటోంది. ఆ తడి గుడ్డలోని ఒంపుసొంపులు తనలోని ఉద్రేకాన్ని రెచ్చగొట్టాయి. ఇహ ఉండబట్టలేక పోయాడు తను. ఒక అంగలో ఆమెను సమీపించి ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

"అయ్య బాబోయ్... మీరు నన్ను తాకరాదు. నేను అంటరానిదాన్ని." అంది మంగి గబగబా చీర చుట్టుకుంటూ దూరంగా జరిగి.

"అంటరానిదానవైతేనేం... అందరమ్మాయిల్లాగే నీకూ అన్నీ ఉన్నాయిగా?" అంటూ ఆమె పైట పట్టుకుని లాగాడు.

"నీ... పాడు!" అంటూ తనను పురుగును విదిలించినట్టు విదిలించి పారేసింది మంగి.

"కొత్త అనుభూతులను పొందాలని వుంది" అని ఆమెతో ఎలా చెబుతాడు తను?

"పెద్దయ్య గారికి తెలిస్తే ఈపు చీరేస్తారు." అని పైట సర్దుకుంటూ అక్కడి నుంచి పారిపోయింది మంగి. ఆ తరువాతే తను ఈ నగరానికి పారిపోయి వచ్చింది.

రాగానే శర్మతో స్నేహమయింది.

"ఇప్పుడే మనం లైఫ్‌ను బాగా ఎంజాయ్ చేయాలి బదర్. పెళ్లయితే ఉండనే వుంది. పెళ్లాం, పిల్లలూ అంతా బాదర బందీ! పొద్దున్న లేస్తే స్నానం, భోజనం, ఆఫీసు, మార్కెట్, మందులు, నడక వీటితోటే గడచి పోతుంది. ఆ జీవితం మన కోసం ఇప్పుడే రిజర్వ్ చేసి పెట్టిన నరకం అని చెప్పినా తప్పులేదు. ఇప్పుడే సుఖాన్ని తనివి తీరా అనుభవించి తరువాత నరకం కోసం ఎదురు చూద్దాం. ఏమంటావ్?"

—ఇవి శర్మ తనకు బోధించిన విషయాలు.

శర్మ చాలా సరదా మనిషి. అమ్మాయిల నాయనా చీకట్లో కూర్చున్నావ్? ఆయ నెప్పుడూ అంతే! తన మాటే తనది. ఇవతలి వాళ్ల మనసులో ఏముందో గ్రహించుకోరు. నువ్వేం బాధ పడకు." అని ఓదార్చింది.

పాపం... తను సుఖపడేం చేస్తుంది? భర్తంటే భయం... కొడుకు మీద ప్రేమ.

"విసుగ్గా ఉందమ్మా.. కాసేపు అలా తిరుగొస్తా!" అంటూ బయల్దేరాడు తను.

కాలుకి గజ్జె చేరుకోగానే ఆ చల్లటి



భాగం అమ్మ నాన్న తనను బి.ఏ. వరకూ చదివించాడు. కాళ్ల దగ్గరికొచ్చిన మంచి ఉద్యోగాన్ని కాలదన్ని కొత్త అనుభూతులను పొందాలనే ఉత్కంఠ కొద్దీ ఇక్కడికి పారిపోయి వచ్చి ఏదో ఆఫీసులో క్లర్కుగా చేరాడు.

తను ఇంతగా అనుభూతులను పొందాలని ఉవ్విళ్లూరుతున్న ఆ జీవితం ఎలాంటిది? అదే అంతుపట్టలేదు తనకు.

తన వూళ్లో అమ్మా, నాన్నా గడుపుతున్న జీవితంలో వాళ్లకు ఇంటరెస్టు ఉందా? అమ్మకు పిల్లలను కనడమే జీవిత పరమార్థమా? కంటుంది. పసిగుడ్డును మట్టిపాలు చేస్తుంది. గోలుగోలున ఏడుస్తుంది. ఏడ్చి ఏడ్చి అలసిపోయి నాన్నకు భయపడి ఏడవడం మానేస్తుంది. కొన్నాళ్ళారుకుని మళ్లీ నాన్న తప్పును తన కడుపులో మోస్తుంది. నాన్నకు మాత్రం ఆ జీవితంలో మాధుర్యం లాభిస్తోందా!

తనెందుకు తన ఉనికిని గురించి ఆలోచిస్తాడు? అందరితో మామూలుగా ఉండిపోలేడా? అసలు తనకు ఓ ప్రత్యేకమైన ఉనికి ఉందా? ఉంటే అది ఎలాంటిది?

జీవితానికి ఒక వేడి, ఒక వేగం కావాలనుకుంటూ జడివానలో గొడుగు కింద నిలబడి తను బల్లు పీక్కుంటున్నాడు.

జీవితం అంటే ఏమిటి? ఆఫీసువదిలగానే ఓ అమ్మాయి భుజం మీద చెయ్యేసి హోటల్, సినిమా, బార్ అని రోజంతా చోటు తిరగడమా? లేక 'బ్లూనైట్'లో కేబరే డాన్సు కోసం కాపుకొచ్చాడని, స్టేజీ మీద పక్కన్ల ఇలా తన దుస్తులను ఒక్కొక్కటిగా ఒలిచేస్తూ, బరాబర్ డాన్సు చేస్తూ, చేస్తున్న కేబరే డాన్సును చూసి తొట్టెలు వేయడమా? లేక కదులుతున్న ఆటో ఇస్త్రీలో పక్క మనిషి ఉద్రేకంతో ఎప్పుడు నడుం వేయడమా?

శర్మ మెదడు కొట్టాడు అంది.

మగుల్చుకున్న అమ్మకు ఒక్కొక్కగానొక్క గారాల కొడుకు తను. ఢిల్లీలో ఉన్నప్పుడు మాత్రం తను హాయిగా బతికాడా? థ్రిల్ కోసం, కొత్త కొత్త అనుభూతుల అన్వేషణ కోసం ఈ నగరానికి వచ్చి తను సాధించేమిటి?

డాన్సు పూర్తయింది. శర్మ తన దగ్గరికి వచ్చి నవ్వుతూ కూర్చున్నాడు. పదే, పోదాం అంటే 'ఆగు' అని తను డాన్సు ఫ్లోర్‌లో ఏమో చెప్పి వచ్చాడు. ఇద్దరూ బయటికి రాగానే వర్షం విడ్చుకుంటే. మంచి వర్షం. ఆ వర్షంలో మట్టి కరిగిపోవడం మాదాలంటే తనకు నచ్చదా. అసలదా ఇక్కడేలా తెలుసుంది? అని తన ఢిల్లీలో మాదాలు. ఇక్కడ రాత్రిళ్లు మేం వాహనాలు దొరక్క నడిచి యింటికి వెళ్లేవాడు..

"శర్మా..."

అంటేలోగా దుస్తున్న శర్మ ఏమిటన్నట్లు చూశాడు.

"నువ్వెప్పుడైనా జీవితాన్ని గురించి సీరియస్‌గా ఆలోచించావా?"

"ఆలోచించడానికి తీరికేదీ?" సిగరెట్టు వెలిగించుకోడం కోసం ఆగి అన్నాడు శర్మ.

"ఎవరు తీరికా ఉంటుందనుకో!"

"సారీ బదర్... ఇలాంటి విషయాలు ఆలోచించడంలో ప్రయోజనం ఉందని నేననుకోను."

"ఛా! పిడికిలా చెప్తే అర్థం కాదు." అనుకుంటూ "నీకు ఇంటరెస్టు కలిగించే విషయం ఒకటి చెప్తా విను. మా వూళ్లో శారద అనే పాత కాలపు అమ్మాయి వుంది."

"అందంగా ఉంటుందా?"

"అందంగానే ఉందిలే. అసలు నేను చెప్పేది విను."

"చెప్పు."

"నేను మా వూరెళ్లిపోతాను."

"ఓస్ ఇంతేనా? చాలా చిన్న విషయం!"

"అంతేకాదు శర్మా.. విను. నేను ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేసి శాశ్వతంగా మా వూరెళ్లిపోతాను. వెళ్లి శారదను పెళ్లి చేసుకుంటాను."

శర్మ మాట్లాడలేదు.

"పరుగు మాట్లాడవు శర్మా? చెప్పు నీ అభిప్రాయమేమిటో! నేను శారదను పెళ్లి చేసుకుంటాను."

"మహా రాజులా చేసుకో!"

"అది కాదు శర్మా నేను చెప్పేది నీ కర్థం కాలేదు. నా జీవితంలో 'హెల్' ఆ రోజు నుంచే ప్రారంభమవుతుంది."

** ** **

బస్సుస్టాఫ్ దగ్గర గంట సేపట్నుంచీ ఎదురు చూసి చూసి విసుగెత్తిపోయింది. వస్తానన్న శర్మ ఇంకా రాలేదు. ఏలమ్మాయితో కాలం గడుపుతున్నాడో అనుకున్నాడు. వాచీ చూసుకున్నాడు. ఏడు గంటలుంటాయి వెళ్లడానికి ఇంకా అర గంటే టైముంది. ఎవరికీ బరువైన హృదయంతో అక్కడి నుంచి కదిలాడు.

నేటి నేతలకు ఆదర్శం నెహ్రూ ఔన్నత్యం!



(నవంబర్ 14న నెహ్రూజీ జన్మదినం, ఆ సందర్భంగా...)

నెహ్రూజీ గొప్ప మానవతావాది. తోటి మనుషుల ఎడల ఆయన కనపరిచే ఆదరణ, ఆప్యాయత, దయ, సానుభూతి అనన్య సామాన్యమైనవి! పండిట్‌జీ వంటి సహృదయులు ప్రపంచంలోనే బహుఅరుదు. తిరుగులేని అధికారంతో దీర్ఘకాలం ఆయన ప్రధానిగా ఉన్నప్పటికీ, సహజంగా ఆయనలో ఉన్న మంచితనం అంతకంతకూ పెంపొందిందే గానీ తగ్గలేదు. పదవి నెహ్రూజీని ఏమాత్రం మార్చలేదు! జనమన్నా, వాళ్లతో కలిసి మెలిసి సంచరించడమన్నా జవహర్‌కు చాలా ఇష్టం. తనను చూడడానికీ, ఉపన్యాసాన్ని వినడానికీ వచ్చే తండోప తండాలైన జనాన్ని చూసి ఆయన ఉప్పొంగిపోయే వారు. ఆ జన ప్రవాహంలో తాను కూడా మిళిత మవ్వాలని ఉవ్విళ్లూరే వారు! 1955వ సంవత్సరంలో నెహ్రూజీ తొలి సారిగా బస్తర్‌కు వెళ్లారు. ఆయన విమానం దిగే ప్రదేశానికి బస్తర్‌లోని గిరిజనులు రకరకాలుగా అలంకారాలు చేసుకొని, తలకు కొమ్ములు ధరించి, డప్పులు వాయించుకుంటూ వెళ్లి ఎంతో ఉత్సాహంగా ఆయనకు స్వాగతం చెప్పారు. ఆ గిరిజనులు అంతకు ముందు ఎప్పుడూ విమానాన్ని చూళ్లేదు! వాళ్లు ఎంతో ఆశ్చర్యంగా ఆ విమానం చుట్టూ తిరుగుతూ, పట్టరాని ఆనందంతో కేరింతలు కొట్టసాగారు. విమానాన్ని తాకుతూ, నిమురుతూ వాళ్లతోపాటు నెహ్రూజీ కూడా సంతోషంతో విమానం చుట్టూ తిరుగుతూ, వాళ్లకు విమానాన్ని గురించి అనేక సంగతులు చెప్పారు. ఆ సమయంలో బస్తర్ ప్రజల మధ్యలోఉన్న నెహ్రూజీ రక్షణకోసం భద్రతా సిబ్బంది ఎంతో హైరానా పడిపోయారు.

ఒక సారి ఎలక్షన్ల నిమిత్తం పండిట్‌జీ కేరళలో పర్యటించడానికి వెళ్లారు. ట్రివేండ్రంలో ఉపన్యాసం ఇచ్చి, కార్లో ఎర్నాకులం బయల్దేరారు. దారిలో అనేక చోట్ల వేలాదిగా జనం కారును ఆపి, ఆయన ఉపన్యాసాలను వినిగానీ వదలిపెట్టకపోవడం వల్ల, పండిట్‌జీ ఎర్నాకులం జేరుకొనేసరికి చాలా రాత్రి అయింది. కార్లో ఉన్న కొందరు నెహ్రూజీని బంగళాకు వెళ్లి స్నానంచేసి, భోజనం ముగించిన తర్వాత ఉపన్యాసానికి వెళ్లమని కోరారు. అందుకు పండిట్‌జీని రాకరించారు. "ఎన్నో గంటల నుంచీ ఎర్నాకులంలోని జనం నా కోసం ఎదురు చూస్తూ ఉండి ఉంటారు. వాళ్లనలా గాలికి వదిలేసి నేను బంగళాకు వెళ్లడం ధర్మంకాదు. ముందు ప్రజలను కలిసిన తర్వాత బసకు వెళ్తాను" అన్నారు నెహ్రూజీ. ఆయన వెంటనే ఉపన్యాసం ఏర్పాటుచేసిన ప్రదేశానికి వెళ్లి, ప్రసంగం చేసిన తర్వాత బంగళాకు వెళ్లారు. అప్పటికి అర్ధరాత్రి దాటింది!

పండిట్‌జీ తాను పాల్గొనవలసిన కార్యక్రమాలనూ, వాటి తారీఖులను స్వయంగా డైరీలో వ్రాసుకొనేవారు. సంబంధిత అధికారులు కూడా ఆ తేదీలను జాగ్రత్తగా ఒక పుస్తకంలో నమోదు చేసే వారు. ఒక సారి నెహ్రూజీ పరాకున ఒక కార్యక్రమంతారీఖును తప్పుగా వ్రాసుకున్నారు. నవంబరు 17వ తేదీన జరగే సైనిక దినోత్సవాన్ని పండిట్‌జీ అక్టోబర్ 17వ తేదీగా తమ డైరీలో వ్రాశారు. ఆ రోజున నెహ్రూజీ వాడాలుడిగా దుస్తులు ధరించి చోళీ పెట్టుకుని కారుకు కబురు చేశారు. అధికారుల వద్ద ఉన్న డైరీ ప్రకారం, ఆ రోజు ఆయన పాల్గొనే కార్యక్రమాలు ఏవీలేవు. పండిట్‌జీ సెక్యూరిటీ ఆఫీసర్ మెహ్రో, కార్లో నెహ్రూ ఎక్కడకు వెళ్లేదీ తెలియక కంగారుపడ్డాడు. అంతలో కారు వచ్చింది.

జవహర్ కార్లో కూర్చున్నారు. శిలా ప్రతిమల్లా నిలబడ్డ సిబ్బందిని చూసి - 'ఏవిటి అలా చూస్తున్నారు? కార్లో ఎక్కండి. ఈరోజు సైనిక దినోత్సవం కదా, మనం ఎర్రకోటకు వెళ్లాలి! అక్కడ టీ పార్టీ ఉంది' అంటూ ఆయన హుషారుగా ఏదో కూనిరాగం కూడా తియ్యసాగారు. మెహ్రో ధైర్యం చేసి "ఆ కార్యక్రమం ఈరోజు కాదు సార్!" అన్నాడు. పండిట్‌జీకి కోపంవచ్చింది. 'మీరు డైరీలో తారీఖులను అంత అశ్రద్ధగా వ్రాస్తున్నారన్నమాట! ఈరోజు అక్టోబర్ 17 అని మరిచి పోయారా?" అన్నారు. వెంటనే మెహ్రో తన పైల్లోంచి ఒక ఆహ్వానపత్రాన్ని బయటకు తీసి పండిట్‌జీకి అందించాడు.

"అయితే నేనే డైరీలో తారీఖును తప్పుగా వ్రాశాను! టీ పార్టీకి ఒక నెల రోజులు ముందుగానే మిమ్మల్ని బయల్దేరదీశాను. మనం అదృష్టవంతులమే! లేని టీ పార్టీ కోసం ఒక ప్రధాని, ఆయన బృందం వెళ్లి అభాసుపాలై వెనక్కు వచ్చారంటే ఎంత అప్రతిష్ఠ!" అన్నారు.

జవహర్‌కు ఎయిర్ కండిషనింగ్ అన్నా ఇష్టముండేది కాదు. తీన్‌మూర్తి భవన్‌లోని ఆఫీసు, పార్లమెంట్ హౌస్‌లోని ఆయన ఆఫీసు, ఎక్స్‌టెర్నల్ ఎఫైర్స్ మినిస్ట్రీ ఆఫీసు - ఎయిర్ కండిషనింగ్ ఇవ్వడానికి నెహ్రూజీ అంగీకరించలేదు. "మనదేశం బీద దేశం. ప్రతి వారూ వేడికి తట్టుకోగలగడం అలవాటు చేసుకోవాలి!" అనే వారు పండిట్‌జీ. ఆయన కరెంటును పొదుపుగా వాడే వారు. తన గదిలో నుంచి బయటకు వెళ్లేటప్పుడు - ఫాన్‌ను, లైట్‌ను తీసేసే వారు. అతి నెమ్మదిగా తిరిగే విధంగా ఫానును పెట్టే వారు. కారులో వేగంగా ప్రయాణంచెయ్యడం ఆయనకు ఇష్టం లేదు. 1962వ సంవత్సరం వరకూ పండిట్‌జీ మంచి ఆరోగ్యంతోనూ, ఉత్సాహంతోనూ ఉండేవారు. మేడ మెట్లు ఎక్కవలసి వచ్చినప్పుడు ఆయన తడవకు మూడు మెట్లు చొప్పున ఎక్కే వారు. సౌదీ అరేబియా రాజు మనదేశానికి వచ్చినప్పుడు అద్భుతమైన ఒక తెల్ల గుర్రాన్ని నెహ్రూజీకి బహుమతిగా ఇచ్చాడు. తీన్‌మూర్తి భవనంలోకి ఆ గుర్రంరాగానే, నెహ్రూజీ దానిపై కూర్చుని భవనం చుట్టూ చాలా సార్లు తిరిగి, ఎంతో ఉత్సాహంగా స్వారీ చేశారు. అప్పటికి ఆయన వయస్సు 70 సంవత్సరాలు!

—కొడిమెల శ్రీరామమూర్తి